క్లుప్తంగా

పందులకు ఆవాసంగా పాల్కి చెరువు

పాన్‌గల్: మండల కేంద్రంలో పాల్కి చెరువు నీటిలో, పరిసరాలు పందులకు ఆవాసంగా మారింది. దీంతో పాటు పందులు చెరువు నీటిలో ఉంటుండటంతో నీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. చెరువు సమీపంలోనే తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలు ఉన్న ఆయా అధికారులు చెరువు పరిసరాల సమీపం నుంచే వెళ్తున్న వీటి గురించి ఏమాత్రం పట్టించుకోక పోవడంతో, పందుల యజమాని తన ఇష్టానుసారంగా చెరువు పరిసరాలల్లో తినుబండరాలను వేస్తూ మేపుతున్నాడని గ్రామస్తులు వాపోతున్నారు. అధికారులు స్పందించి చెరువు నీరు కలుషితం కాకముందే పందుల సంచారాన్ని నిరోధించాలని కోరుతున్నారు.

వినాయక మండప నిర్మాణానికి భూమి పూజ

పాన్‌గల్: మండల కేంద్రంలోని యాదవ యూత్ ఆధ్వర్యంలో నిర్మించే వినాయక మండపం నిర్మాణానికి ఆదివారం సంఘం నాయకుల ఆధ్వర్యంలో భూమి నిర్వహించారు. మండప నిర్మాణంతో వినాయకుని ప్రతిష్టకు ఇబ్బందులు తొలుగుతాయని సభ్యులు పేర్కొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం



వనపర్తి: మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన పల్లెపాగ ప్రశాంత్‌ను కొత్తకోట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కార్యాలయంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పలువురు నాయకులు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, బోయేజ్, అరుణ, మేస్త్రీ శ్రీనివాసులు, రావుల కర్ణాకర్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, గొల్లబాబు తదితరులు ఉన్నారు.

ప్రధాన రహదారిపై గుంతల పూడ్చివేత



అమరచింత: అమరచింత–మరికల్ ప్రధాన రహదారిలో పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ఏర్పడ్డ గుంతలను సీఐ శివకుమార్, ఎస్‌ఐ సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం పూడ్చివేసే కార్యక్రమం చేపట్టారు. పోలీస్‌స్టేషన్ ఎదుట రహదారి అధ్వానంగా ఉండటంతో ద్విచక్ర వాహనదారులతో పాటు ఆటో, జీపులలో ప్రయాణిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయాన్ని గమనించిన సీఐ ఎర్రమట్టిని ట్రాక్టర్‌లతో తెప్పించి వాటిని పూడ్చి వేశారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలో ఆదివారం స్వాతంత్ర్య సమరయోదుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతిని నిర్వహించారు. బస్టాండ్ ప్రాంతంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో సామ్యనాయక్, వెంకటరమణ, రాజు, రాజుగౌడ్, బుర్రబాలస్వామి గౌడ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పీఆర్‌డీ మండల కమిటీ ఎంపిక

ఖిల్లాఘనపురం: దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక మండల అధ్యక్షురాలిగా శాంతమ్మను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమెకు నియామకపత్రాన్ని జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ అందజేశారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో దివ్యాంగుల హక్కుల కోసం ఈ కమిటీ పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో రాంలీ, సుశీల, రాజు, విజయ్, జనార్ధన్, మహేశ్వరి, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేజ్ వీల్స్‌తో రోడ్లపైకి ట్రాక్టర్లు



వీపనగండ్ల: రూ.లక్షలు ఖర్చు చేసి బీటీ రోడ్లను వేస్తుండగా వాటిపై పలువురు ట్రాక్టర్ యజమానులు కేజ్‌వీల్స్‌తో తిరిగడంతో దెబ్బతింటున్నాయి. వల్లభాపురం నుంచి తెల్లరాళ్లపల్లి స్టేజీ వరకు ఇటీవల వేసి బీటీ రోడ్డుపై కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లు తిరుగుతున్నా పోలీసులు, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కిటకిటలాడిన దుకాణాలు

- రాఖీలు కొనుగోలు చేసిన మహిళలు
- మార్కెట్‌లో ఆకర్షణీయమైన రాఖీల అమ్మకాలు



అమ్మకానికి ఉంచిన రాఖీలు



ఆత్మకూర్‌లోని దుకాణాల్లో రాఖీలు కొనుగోలు చేస్తున్న మహిళలు

వనపర్తిటౌన్/ఆత్మకూర్: అన్నా చెల్లి, అక్కా తమ్ముడుల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ. వారం రోజుల నుంచి ఆడపడుచులు రాఖీలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఆదివారం పట్టణంలోని రాఖీల దుకాణాలు కిక్కిరిసిపోయాయి. పిల్లలు, పెద్దలను ఆకట్టుకునేలా రాఖీలు అందుబాటులోకి వచ్చాయి. పిల్లలకు ఇష్టమైన స్పైడర్‌మ్యాన్, లైటింగ్, హనుమాన్, చోటాభీం, మై ఫ్రెండ్, గణేషా రాఖీలు లభిస్తున్నాయి. వీటితోపాటు సాయిబాబా, శ్రీకృష్ణుడు, రుద్రాక్ష, వెండి తదితర రకాలు అందుబాటులో ఉన్నాయి. రూ. 5 నుంచి రూ.500 వరకు ధర పలుకుతున్నాయి.





వనపర్తి జిల్లా కేంద్రంలో రాఖీలు కొనుగోలు చేస్తున్న మహిళలు

పంటకు కేఎల్‌ఐ నీటిని విడుదల చేయాలి



రాస్తారోకో చేస్తున్న రైతులు, సీపీఐ నాయకులు

వనపర్తిటౌన్: పంటలకు కేఎల్‌ఐ సాగునీటిని విడుదల చేయాలని శాఖాపూర్ రైతులు ఆదివారం జిల్లా కేంద్రంలోని కర్నూల్ రోడ్డులో రాస్తారోకో చేశారు. వారికి సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు మాట్లాడుతూ... కేఎల్‌ఐ ప్రాజెక్టు డీ 8వ, కాల్వకు నీళ్లు రావడం లేదని, న్యాయమైన రైతులను సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డీఈతో పోలీసులు మాట్లాడి నీళ్లు ఇప్పిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు. కార్యక్రమంలో గోపాలకృష్ణ, రమేష్, శ్రీహరి, కుతుబ్, మోష, విష్ణు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే లోకజ్ఞానం



పుస్తకాలు పరిశీలిస్తున్న నాయకులు

వనపర్తిటౌన్: పుస్తక పఠనంతో అక్షర జ్ఞానం పెంపొందడమే కాకుండా లోకజ్ఞానం అబ్బుతుందని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్‌చౌక్‌లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనశాలను ఆదివారం సాహితీ కళా వేదిక ప్రతినిధులు, సీపీఎం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సమాజంలో వ్యక్తిగత నడవడిక నుంచి సామాజిక, సాంఘిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై సమగ్ర అవగాహనకు అక్షరంతోనే జ్ఞాన సముపార్జన లభిస్తుందన్నారు. స్వీయ నిర్ణయాల్లోనూ, జీవిత లక్ష్య సాధనలోనూ పుస్తకాలు సోపానాలుగా మారుతాయన్నారు. పుస్తక ప్రదర్శనశాలలో సామాజిక, సాహిత్య, ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ పోరాట చరిత్ర, రాజ్యాంగం, మహనీయుల, శాస్త్రవేత్తల విజయగాథలు, పిల్లల్లో ఆలోచన రేకెత్తించే పుస్తకాలు, నవలలు ఇలా అనేక రకాల పుస్తకాలున్నాయని నిర్వాహకుడు కె.సతీష్ తెలియజేశారు. కార్యక్రమంలో సాహితీ కళా వేదిక ప్రతినిధులు బైరోజు చంద్రశేఖర్, శ్రీనివాసులు, రాములు, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం



మాట్లాడుతున్న బాల్యానాయక్

పాన్‌గల్: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బాల్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని తెల్లరాళ్లపల్లితండాలో పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో జాప్యం చేస్తుండటంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ముఖ్యంగా రైతు రుణమాఫీ గందరగోళంగా తయారైందన్నారు. అర్హత ఉన్న చాలా మంది రైతులకు రుణాలు మాఫీ కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

ఆశలు పెంచుతున్న పత్తి పంట



అప్పారెడ్డిపల్లిలో ఓ రైతు సాగు చేసిన పత్తి పంట

- ఖిల్లాఘనపురంలో 865 ఎకరాల్లో సాగు

ఖిల్లాఘనపురం: మండలంలో పత్తి పంటలు రైతులకు ఆశలు పెంచుతున్నాయి. ఈ సంవత్సరం తొలకరి వర్షాలకు ఒకే సారి విత్తిన విత్తనాలు 80 శాతం మొలకెత్తడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. పెద్ద వర్షాలు కురవక పోయినప్పటికీ తరుచుగా పడుతున్న ముసురువాన మెట్టపంటలకు ఎంతో మేలు చేసింది. ముసురువానలు కురవడంతో పాటు ఎరువులు వేయడానికి, సకాలంలో పురుగులు, తెగుళ్ల నివారణకు మందులు పిచికారి చేయడానికి ఒరుపు ఇవ్వడంతో రైతులు పత్తి పంటలకు సకాలంలో ఎరువులు, మందులు వేసుకున్నారు.

865ఎకరాల్లో పత్తి సాగు

మండలంలో వరి తర్వాత అధికంగా సాగు చేసే పత్తి పంట మొత్తం 865 ఎకరాల్లో సాగు చేసినట్లు మండల వ్యవసాయ అధికారులు తెలిపారు. మండలంలోని అల్లమాయపల్లి, మల్కిమియాన్‌పల్లి, హీర్లతండా, అప్పారెడ్డిపల్లి, సల్కెలాపురం, మామిడిమాడ, పర్వతాపురం, మానాజీపేటలో ఎక్కువగా సాగు చేస్తున్నారు.

ఆశాజనకంగా మెట్టపంటలు



మండలంలో వరి తర్వాత ఎక్కువగా పత్తి సాగు చేశారు. మోస్తారు వర్షాలు కురవడంతో విత్తనాలు చక్కగా మొలకెత్తాయి. సకాలంలో వర్షాలు కురుస్తుండటంతో పత్తి పంట మండలంలో ఆశాజనకంగా ఉంది. పత్తి ఏపుగా పెరిగి కోత దశలో ఉంది. పంటలు బాగుండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

– మల్లయ్య, ఏఓ, ఖిల్లాఘనపురం

కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు



కరాటే విద్యార్థులతో మాస్టర్లు

కొత్తకోట రూరల్: పట్టణ కేంద్రంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ కరాటే అకాడమి ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. కొత్తకోట, పాలెం, గోవిందహళ్లి చెందిన 62మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో పాల్గొని ప్రతిభ కనబరిచినట్లు కోచ్‌లు శివశంకర్, పరశురాం, రవి తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బెల్టులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్లు పెంటన్నయాదవ్, నరేందర్, శ్రీను, నరేష్, సంతోష్, రమేష్‌రెడ్డి, శివ, వెంకటపతి, జగదీష్, సురేష్, ఆరీఫ్, అరవింద్, నవీన్ తదితరులు ఉన్నారు.

నిజాలను నిగ్గు తేల్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న బాలనర్సింహ

పెబ్బేర్ రూరల్: అదానీ కంపెనీల్లో సెబీ చైర్మన్ రూ.20 వేల కోట్ల పెట్టుబడులపై జాయింట్ పార్లమెంట్ కమిటీ వేసి నిజాలను నిగ్గు తేల్చాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు బాల్‌నర్సింహ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రం యాదవ భవన్‌లో నిర్వహించిన సీపీఐ జిల్లా నిర్మాణ విస్తృత కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలోకి ఓడరేవుల ద్వారా హెరాయిన్, కొకైన్ సరఫరా పెరిగిందని, ప్రత్యేక నియంత్రణ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. కోల్‌కతాలో వైద్యురాలిపై అత్యాచారం నేపథ్యంలో మహిళల రక్షణకు సమాజంలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కఠిన చట్టాలు తెచ్చినప్పటికీ మహిళలపై, బాలికలపై అత్యాచారాలు, హత్యలు తగ్గటంలేదన్నారు. రాష్ట్రంలో రుణమాఫీ గంగదరగోళంగా మారిందన్నారు. బ్యాంకులు, సింగిల్ విండోలో అర్హులైన చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. వానాకాలం సీజన్ ప్రారంభమై నెలలు గడుస్తున్నా.. ఏకాభిప్రాయం పేరుతో రైతు భరోసాపై కాలయాపన చేస్తున్నారన్నారు. సమావేశంలో జయరాములు, కళావతమ్మ, చం



ఆత్మకూర్‌లో..



మదనాపూరంలో..

ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



పాన్‌గల్ మండలం దావాజిపల్లిలో నివాళి అర్పిస్తున్న నాయకులు

పాన్‌గల్: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఆదివారం మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో దావాజిపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, పగిడాల శ్రీనివాసులు, గురువయ్యగౌడ్, యుగందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేర్‌రూరల్: వనపర్తి మండలంలోని కడుకుంట్లలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. యాదగిరిగౌడ్, తిరుపతయ్యగౌడ్, విజయ్‌కుమార్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు. జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో వనపర్తి పట్టణ కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వామన్‌గౌడ్, రమేష్‌గౌడ్, సురేష్‌గౌడ్, భగవంత్‌గౌడ్, శంకర్‌గౌడ్, వరప్రసాద్‌గౌడ్ పలువురు పాల్గొన్నారు.

వీపనగండ్ల: మండల కేంద్రంలో తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని నిర్వహించారు. వెంకటేశ్వరగౌడ్, జితేందర్‌గౌడ్, రామన్‌గౌడ్, బాల్‌రెడ్డి, లక్ష్మణ్, వెంకన్నగౌడ్, రాముడు పాల్గొన్నారు.

మదనాపురం: మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ఆదివారం నిర్వహించారు. మహదేవన్‌గౌడ్, రాములు, జనార్దన్‌గౌడ్, నాగరాజు పలువురు ఉన్నారు.

ఆత్మకూర్: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు పట్టణంలో గీతకార్మికులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం గాంధీచౌక్‌లో చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో మాజీఎంపీపీ మొగిలి శ్రీధర్‌గౌడ్, అనిల్‌గౌడ్, తిరుపతయ్యగౌడ్, వెంకటేష్‌గౌడ్, చంద్రన్నగౌడ్, బాల్‌రాజుగౌడ్, అలవేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో పెబ్బేరు మండల కేంద్రంలోని సుభాష్‌చౌరస్తాలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అక్కిశ్రీనివాస్‌గౌడ్ , రాజశేఖర్‌గౌడ్, సురేందర్‌గౌడ్, అక్కి సుశీల, అక్కల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: పట్టణంలోని గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అశోక్‌గౌడ్, లచ్చన్నగౌడ్, నర్సింహులు గౌడ్, గోపాల్‌గౌడ్, అక్కల నర్సింహులు గౌడ్ పలువురు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ వద్ద చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేశారు. సామ్యనాయక్, వెంకటరమణ, కృష్ణయ్యగౌడ్, మన్యంగౌడ్, బాలాంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరులో..



వీపనగండ్లలో..

ఆర్థికసాయం అందజేత

కొత్తకోట రూరల్: మండలంలోని పామాపురంలో చెందిన శివమ్మ(48) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం సాయంత్రం మృతి చెందింది. స్థానిక యువకులు రూ.17,500 నగదును ఆదివారం శివమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు.

పెబ్బేర్‌రూరల్: వనపర్తి మండలం కిష్టగిరి మాజీ సర్పంచ్ నాగమ్మ భర్త కొండన్న అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ.10వేలు అందించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

ఆత్మకూర్: పట్టణానికి చెందిన నాయీ బ్రాహ్మణ సంఘం నాయకుడు గోవర్ధన్ (45) గుండెపోటుతో ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి, రవికుమార్ దంపతులు రూ.10వేలు ఆర్థిక సాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. వారి వెంట పలువురు నాయకులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు నివాళి



ఆత్మకూర్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు

ఆత్మకూర్: మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి జయంతిని ఆదివారం పట్టణంలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూలమాలలువేసి నివాళి అర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్తిక్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, శ్రీను, తులసిరాజ్, శ్రీనివాస్‌రావ్, యుగంధర్‌రెడ్డి, తిరుపతయ్యగౌడ్, కుమార్, రాములు, కోట్లవెంకటేష్ తదితరులు ఉన్నారు.